RNI NO: TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

సంపుటి: 03 సంచిక: 42 బుధవారం 30 ఏప్రిల్ 2025 ఎడిటర్: సీతార్ల సురేష్ పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

## మరి కాసేపట్లో టెన్త్ ఫలితాలు

**జనం వెలుగు, హైదరాబాద్, ఏప్రిల్ 29:–** తెలంగాణ పదోతరగతి ఫలితాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేయనుంది. మార్కుల మెమో ముద్రణపై క్లారిటీ రావడంతో రేపు ఫలితాలు విడుదలకు లైన్ క్లియర్ అయింది. దీంతో బుధవారం ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి పదోతరగతి మార్కుల మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనను ఏప్రిల్ 8న పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి పంపించింది. ఈ మధ్యే దీన్ని ప్రభుత్వం అంగీకరించింది. దీంతో విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా జారీ చేసిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు ఈ ఏడాది నుంచి పదోతరగతిలో గ్రేడింగ్ విధానాన్ని తీసివేయనున్నారు. పదోతరగతిలో సబ్జెక్టులవారీగా గ్రేడ్లతోపాటు క్యుములేటివ్ గ్రేడింగ్ పాయింట్ యావరేజ్ ముద్రించే వాళ్లు. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇస్తారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఈ ఏడాది నుంచే ఇంటర్నల్స్ రద్దు చేయాలని భావించారు. కానీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైంది. అందుకే ఈ దఫా మాత్రం ఇటర్నల్స్ ఉంచారు. వచ్చే ఏడాది నుంచి వీటిని రద్దు చేయనున్నారు.

**మార్క్‌షీట్ ఎలా ఉంటుంది?**

ఈ ఏడాది పాస్ అయ్యే పదోతరగతి విద్యార్థులకు వచ్చే మార్క్‌షీట్‌లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు కనిపిస్తాయి. ఇప్పటి వరకు ఉన్న జీపీఏ కనిపించదు. సబ్జెక్టులవారీ వచ్చే మార్కులతోపాటు, ఇంటర్నల్ మార్కులతో కలిపి మొత్తం మార్కులు, గ్రేడుగా పేర్కొంటారు. లాస్ట్‌లో విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? ముద్రిస్తారు. కో కరిక్యులర్ యాక్టివిటీస్‌లో గ్రేడ్లు ఇస్తారు.

–ఎస్ఎస్‌సీ మార్క్ మెమోలపై ఇంటర్నల్స్ మార్కులు, వార్షిక పరీక్షల మార్కులు వేస్తారు. మొత్తం మార్కులతో పాస్ సర్టిఫికెట్ అందజేస్తారు. గ్రేడ్లు, మార్కులు వేర్వేరుగా ఇస్తారు.

–సబ్జెక్టులవారీగా సాధించిన మార్కులు, గ్రేడ్లు రెండు కూడా సర్టిఫికెట్‌లో కనిపిస్తాయి.

–పదోతరగతిలో ఇంటర్నల్స్‌లో 20 మార్కులు ఇచ్చారు. పాస్ సర్టిఫికెట్‌లో వీటిని చూపుతారు.

–20 ఇంటర్నల్ మార్కులు ఉన్నందున ఒక్కో సబ్జెక్టులో 80 మార్కులకే వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో 28 మార్కులు వస్తే పాస్ అవుతారు.

–ఇంటర్నల్స్ మార్క్సుతో సంబంధం లేకుండా 28 మార్కులు రావాలి. లేకుంటే ఫెయిల్ అయినట్టు లెక్క. హిందీ సబ్జెక్ట్‌లో మాత్రం 16 మార్కులు వస్తే సరిపోతుంది.

–మెమోలపై ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్ అనేదేమీ ఉండదు. ఎన్ని మార్కులు వచ్చినా పాస్ అని మాత్రమే ఉంటుంది.

## కార్మికులందరికీ మేడే రోజు సెలవు ఇవ్వాలి

### టీ యు సి ఐ డిమాండ్



**జనం వెలుగు:–** అన్ని రంగాల కార్మికులకు మేడే రోజు సెలవు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమీషనర్ శ్రావణికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ, ప్రపంచ కార్మికులందరికీ మేడే పండగ రోజన్నారు. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా మేడే సెలవు రోజుగా పరిగణించబడుతుందన్నారు. మేడే సెలవు రోజును పెయిడ్ హాలిడేగా కేంద్ర ప్రభుత్వం మార్చిందన్నారు. దీంతో మేడే రోజు సెలవు ఉండదని, పనిచేసిన కార్మికులకు అదనపు వేతనం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కానీ ఏ యాజమాన్యం కార్మికులకు అదనపు వేతనం ఇవ్వడం లేదన్నారు. అదే సమయంలో కార్మికుడు మేడే సెలవును కోల్పోతున్నాడన్నారని, కార్మికులను సంఘటితం కాకుండా, వారు పోరాట స్ఫూర్తికి దూరంగా నెట్టవేయడానికి, మేడే జరుపుకోకుండా మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికలోకం తిప్పికొట్టాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. జిల్లాలోని కార్మికులు మేడే రోజు సెలవు తీసుకోవాలని, అనివార్యంగా పనిచేస్తే యాజమాన్యాన్ని అదనపు వేతనం అడగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా నాయకులు పి.సాయన్న, నాయకులు ఇంతియాజ్, ధర్మపురి, కిషన్, గంగన్న, లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గంగాధర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళ రాంపూర్ విడిసిపై చర్యలు తీసుకోండి.



**జనం వెలుగు, ఆర్మూర్:–** తాళ్ళ రాంపూర్ విడిసిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ నియోజక వర్గపు బిసి కులాల సంఘం జెఏసి కోరింది.బిసి కుల సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఎంఆర్ గార్డెన్ లో పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వ హించారు.తాళ్ళ రాంపూర్ గ్రామంలో విడిసి గౌడ కులస్తులను గ్రామ బహిస్కరణ చేయడం చట్టాన్ని చేతులోకి తీసు కోవడమేన ని మితిమీరుతున్న విడిసిల ఆగ డాలను వ్యతిరేకిస్తూ ఆర్మూర్ లో పెద్ద ఎత్తున బిసిలు సమావేశం అయ్యారు.ఇట్టి పోరాటానికి ఈ ఆర్ ఫౌండేషన్ సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖ ర్,ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురే ష్,రాంప్రసాద్,కొండి రామచందర్, కిట్టు,గోపి,ఎలక్ట్రికల్ రమణ వెల్మి, ఆర్మూర్ నియోజక వర్గ బీసీ సంఘా ల జాక్ చైర్మన్ దూ రిశెట్టి నరసింహ చారి,యాదవ సంఘం జిల్లా అధ్య క్షుడు రామడుగు మహిపాల్ యాద వ్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుల హిమాచల్ పర్యటనలో ఫ్లాగ్ ఎక్స్చేంజ్

### స్నేహం, సేవకు ప్రాధాన్యత



**జనం వెలుగు, నిజామాబాద్:–** రోటరీ అంతర్జాతీయ దృక్పథం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు బిరెల్లి విజయరావు ఇటీవల హిమాచల్ ప్రదేశ్ పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ మనాలి (రోటరీ జిల్లా 3070)ని సందర్శించారు. రోటరీ అంతర్జాతీయ లక్ష్యాలలో ముఖ్యమైనదిగా భావించే స్నేహ సంబంధాల ప్రోత్సాహంతో, ఆయన మనాలి క్లబ్ అధ్యక్షురాలు ఆల్కా చౌహాన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు క్లబ్బుల మధ్య ఫ్లాగ్ ఎక్స్చేంజ్ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం ఇరు క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి పరస్పరం చర్చించుకున్నారు. భవిష్యత్‌లో పరస్పర సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు అవగాహనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో బి. పద్మ, కే. వెంకటేశ్వరరావు, కే. వసుధ, బి. సంజీవరావు, బి. హరిత తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి

### బోధన్ ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి



**జనం వెలుగు, ఆర్మూర్:–** త్వరలో జరుగబోయే సంస్థాగత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని బోధన్ ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి కార్య కర్తలకు పిలుపు నిచ్చాడు. నిజామాబాద్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సన్నాహక సమావేశంలో మంగళ వారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. కాంగ్రెసు పార్టీని బలోపేతం చేయడానికి కోసం వారం రోజులలో రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ కమిటీలను వేసి కాంగ్రెసు పార్టీని బలోపేతం చేసి రానున్న సంస్థాగత ఎన్నికలలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులను గెలిపించుకోవాలని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి బల్మూరి వెంకట్, రూరల్ ఎంఎల్‌ఏ భూపతి రెడ్డి, ఎస్టి కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, ఆర్మూర్ నియోజకవర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి, వివిధ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన వైద్యులు



**జనం వెలుగు ఆర్మూర్:–** పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్నపై కొందరు రౌడీలు దౌర్జన్యం చేయడాన్ని రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం స్టేట్ సెంట్రల్ ఎగ్జి క్యూటివ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నాగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ లు తీవ్రంగా ఖండించారు. విధినిర్వహణలో భాగంగా ప్రైవేట్ హాస్పిటల్లో తనిఖీలు చేసి చట్ట విరుద్ధంగా ఉన్న స్కానింగ్ మిషను సీజ్ చేసిన ఘటనలో రౌడీల్లా ఈ దౌర్జన్యానికి పాల్పడడం సిగ్గు చేటు అని వారన్నారు. విధులకు ఆటంకం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దౌర్జన్యం చేసిన వ్యక్తులు మానవతా విలువలు మరిచి ఒక గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న మహిళా డాక్టర్ అని చూడకుండా దౌర్జన్యంగా వ్యవహరించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి దౌర్జన్యాలను అరికట్టి నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు సంబంధించిన అధికారులను కోరారు.


## ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలి

**జనం వెలుగు, హైదరాబాద్, ఏప్రిల్ 29:–** మావోయిస్టులను అంతం చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను తెలంగాణ మంత్రి సీతక్క వ్యతిరేకించారు. ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను కేంద్రం తక్షణం నిలిపివేయాలని కోరారు. ఆదివాదీల ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి. మధ్య భారతదేశంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలో పేర్కొన్న షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి. కనుక అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయి. కేంద్రం వాటిని అమలు చేయాలి. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించి ఆదివాసీల శాంతియుత జీవన విధానానికి ఏ ఆటంకాలు లేకుండా చూడాలి. ఎందుకంటే ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలికేంద్ర ప్రభుత్వం బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుతున్నాను. ఎవరు అధికారంలో ఉన్నా ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు. ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తాను. మోదీ సర్కార్ కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపిస్తాయి. కనుక మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని' మంత్రి సీతక్క కోరారు.

**తెలంగాణలో పెరుగుతున్న డిమాండ్**

ఆదివారం నాడు హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ నిర్వహించిన రజతోత్సవ సభలో కేసీఆర్ ఆపరేషన్ కగార్ మీద స్పందించారు. కేంద్రం ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కోరారు. అవసరమైతే కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. ఆదివాసీలు, గిరిజనులకు ఇబ్బంది కలిగించేలా కాల్పులు జరపడం సరికాదన్నారు. మావోయిస్టులను చర్చలకు పిలిచి సమస్య పరిష్కరించాలని కేంద్రానికి సూచించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం సైతం ఆపరేషన్ కగార్ మీద స్పందించింది.

## బిజెపి పదాధికారుల ఎన్నిక



**జనం వెలుగు, బాల్కొండ:–** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలో బిజెపి పదాధికారుల ప్రతిపాదితుల ఎన్నిక, బాల్కొండ మండల బిజెపి అధ్యక్షుడు అంబటి నవీన్ అధ్యతన జరిగింది.ఈ సమావేశానికి మండల ప్రభారి, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికను నిర్వహించాడు. కాశ్మీర్ లోని పహల్గాం మృతుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆరేపల్లి నర్సయ్య,నక్కల గణేష్, చందు, సాయికిరణ్, రాము, గన్, సాయికార్తీక్, నందిన్, అశోక్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.